డిసిసి ఉపాధ్యక్షుడు భూపతిరెడ్డికి గణ సన్మానం

కాంగ్రెస్ పార్టీ యువ నేత ఈదులపల్లి శ్రీనివాస్

వెల్దండ ,ఏప్రిల్ 8 (వు దయం):

ఇటీవల నియమితులైన.జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్య క్షులు యెన్నం భూపతిరెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరి కిషన్ నాయక్ లను . బుధ వారం కాంగ్రెస్ పార్టీ యు వ నాయకుడు ఈదుల పల్లి శ్రీనివాస్ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్య క్రమంలో మాజీ సర్పం చ్ రామచంద్రారెడ్డి,మాజీ ఉప సర్పంచ్ వెంకట య్య పుల్లయ్య,ఎండి రషీ ద్,గజినీ శ్రీను లక్ష్మణ్ నాయక్ గోపాల్ రవీందర్ కిషన్ లు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ జాగృతి పార్టీ పట్టణ అధ్యక్షులుగా చంద్రు ముదిరాజ్

నారాయణపేట , ఏప్రిల్ 8 (వుదయం ప్రతినిధి)

నారాయణ పేట్ పట్టణ తెలంగాణ జాగృతి పార్టీ అధ్యక్షులు గా మయూరి చంద్రు ముదిరాజ్ (సంక్లపూర్ చంద్రు)ని తెలంగాణ జాగృతి పార్టీ అధ్యక్షులు కవిత ఆదేశాల తో నియమించినట్లు జిల్లా అధ్యక్షులు గవినోళ్ల శ్రీనివాస్ తెలిపారు. కాగా నారాయణపేట పట్టణ అభివృద్ధికి జిల్లా అభివృద్ధికి పార్టీ ఆదేశాల మేరకు కట్టుబడి పని చేస్తామని వారు ఈ సందర్భంగా తెలిపారు. బడుగు బలహీన వర్గాల సమస్యలను సైతం ఉన్నత స్థాయి అధికారుల దృష్టికి తీసుకుపోయి వాటిని పరిష్కరించే దిశగా పనిచేస్తామని వారు అన్నారు. తెలంగాణ జాగృతి పార్టీ నారాయణపేట పట్టణ అధ్యక్షులు గా మయూరి హోటల్ చంద్రుని నియమించినందుకు ఆయనతో పాటు

సహచరులు పట్టణ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

నేటి నుండి మొక్క జొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

కొనుగోలు కేంద్రాల మంజూరు కు సహకరించిన ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలియజేసిన జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల ఏప్రిల్ 08 (వుదయం ప్రతినిధి)

కోరుట్ల నియోజకవర్గంలో నేడే అనగా తేదీ 9 4 2026 గురువారం 3 మండల కేంద్రాల్లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కానున్నట్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు తెలిపారు బుధవారం ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ తో కలిసి మార్క్ పేడ్ ఎండి ని సంప్రదించగా అత్యవసరంగా కోరుట్ల నియోజకవర్గంలోని మూడు మండలాల్లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు తెలియజేశారు

ప్రజా పాలనలో భాగంగా గర్భిణీ స్త్రీలకు వైద్య సూచనలు

జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్

జగిత్యాల ఏప్రిల్ 08 (వుదయం ప్రతినిధి)

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గర్భిణీ మహిళలకు అనుసరించాల్సిన ఆరోగ్య జాగ్రత్తలు పోషకాహారం నియమిత పరీక్షలు ప్రసవానికి ముందస్తు ఏర్పాట్లపై వైద్యులు

సలహాలు సూచనలు చేశారు గర్భధారణ సమయంలో తల్లి శిశువు ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న సేవలను వినియోగించుకోవాలని సూచించారు సాధ్యమైనంత వరకు సాధారణ ప్రసవానికి (నార్మల్ డెలివరీ) ప్రాధాన్యత ఇవ్వాలని వైద్యుల సూచనలు పాటించాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ గర్భిణీ మహిళలు సమయానికి వైద్య పరీక్షలు చేయించుకోవడం ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు తీసుకోవడం పోషకాహారం తీసుకోవడం వంటి అంశాలను

పాటించాలని తెలిపారు ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు అలాగే సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా తల్లి శిశువు ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి (డిఎంహెచ్ఓ) సుజాత డిప్యూటీ డిఎంహెచ్ఓ జైపాల్ రెడ్డి సూపరింటెండెంట్ కృష్ణమూర్తి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

సురక్షిత మాతృత్వంపై అవగాహన అవసరం

టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి
తల్లి–శిశు ఆరోగ్య పరిరక్షణకు సమిష్టి కృషి అవసరం: జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

సంగారెడ్డి ,వుదయం.

సురక్షిత మాతృత్వంతోనే ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న హెల్త్ వీక్ కార్యక్రమాల్లో భాగంగా బుధవారం మెడికల్ కళాశాల సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో “సేఫ్ మదర్ డే” కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గర్భిణీలకు అవసరమైన ఆరోగ్య సేవలపై అవగాహన కల్పించడంతో పాటు ఏఎన్‌సీ చెకప్‌లు మాతృ మరణాల రేటు తగ్గించడం సిసెక్షన్, హై రిస్క్ గర్భధారణలు, అత్యవసర పరిస్థితులు, పీసీపీఎన్‌డీటీ చట్టం వంటి అంశాలపై డాక్టర్లకు వర్క్‌షాప్ నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య హాజరై జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ, తల్లి-బిడ్డల ఆరోగ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల వైద్య సదుపాయాలను అందిస్తున్నదన్నారు. గర్భధారణ ప్రారంభం నుంచే క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, రక్తహీనత నివారణకు పోషకాహారం తీసుకోవాలని సూచించారు. పుట్టబోయే శిశువు ఆరోగ్యంగా ఉండేందుకు వైద్యుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. చిన్న వయసులో గర్భధారణ వల్ల అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశమున్నందున మైనర్ బాలికల వివాహాలను అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు.జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, సురక్షిత ప్రసవాలు మరియు తల్లి-శిశు ఆరోగ్య పరిరక్షణకు వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గర్భధారణ సమయంలో సమయానుకూల వైద్య పరీక్షలు, టీకాలు, పోషకాహారం ద్వారా తల్లి మరియు శిశువు ఆరోగ్యాన్ని కాపాడవచ్చన్నారు. సమగ్ర ప్రణాళికతో పనిచేసి మాతృ మరణాల రేటును (మ్యాటర్నల్ మోరటాలిటీ) జీరోకు తీసుకురావడానికి కృషి చేయాలని తెలిపారు.కొత్తగా తల్లులైన మహిళలకు అవసరమైన జాగ్రత్తలపై విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఆసుపత్రి స్థాయిలో ఆశా, ఏఎన్ఎంల ద్వారా మండల సమాఖ్య మహిళలకు తల్లి-బిడ్డల సురక్షితంపై వర్క్‌షాప్‌లు నిర్వహించి గర్భిణులకు సమగ్ర సమాచారం చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే పీసీపీఎన్‌డీటీ చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని పేర్కొన్నారు.కార్యక్రమంలో మాతా, శిశు ఆరోగ్య పరిరక్షణ, సురక్షిత ప్రసవాల ప్రాముఖ్యతపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సేఫ్ మదర్ హుడ్ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. వసంత్ రావు, జీజీహెచ్ సూపరింటెండెంట్ డా. మురళీకృష్ణ, డీసీహెచ్ఎస్ డా. కవిత, ప్రోగ్రాం అధికారులు డా.నాగనిర్మల, డా . శశాంక్ , డాక్టర్లు, మెడికల్ ఆఫీసర్లు, గర్భిణీలు పాల్గొన్నారు.

గర్భిణీ స్త్రీలు, బాలింతల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత

- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ , ఏప్రిల్ 8 (వుదయం)

గర్భిణీ స్త్రీలు మరియు బాలింతల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తూ పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నందున వాటిని సద్వినియోగం చేసుకోవాలని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పిలుపునిచ్చారు.ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సురక్షిత మాతృత్వ దినోత్సవాన్ని పురస్కరించుకుని వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మెదక్ కలెక్టరేట్ ప్రజావాణి హాల్లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, డిసిహెచ్ఎస్ శివదయాల్, డీఎంఏ సూపరింటెండెంట్ సునీత, గైనకాలజిస్ట్ రాజేశ్వరి, డాక్టర్ సృజన, డీడబ్ల్యూవో హేమభార్గవి, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డీఎఫ్ఓ జో.జి తదితరులు హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా వైద్య నిపుణులు తల్లి ప్రాముఖ్యతపై మాట్లాడి, తల్లి మరియు శిశువు ఆరోగ్యంగా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోషకాహారం,

సమయానుకూల వైద్య పరీక్షలు, సురక్షిత ప్రసవంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. తల్లి ఆరోగ్యంగా ఉంటేనే బిడ్డ ఆరోగ్యంగా ఉంటాడని, దాంతో ఆరోగ్యవంతమైన కుటుంబం, సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. వివాహానికి ముందు, గర్భధారణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అవసరమైన వైద్యపరీక్షలపైఅవగాహనకల్పించడం సురక్షిత మాతృత్వ దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు.

ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న హెల్త్ వీక్ ద్వారా ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, వైద్యులు గ్రామీణ స్థాయిలో ప్రజలకు ఆరోగ్య అవగాహన కల్పించాలని సూచించారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో ఈ కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. సురక్షిత మాతృత్వ దినోత్సవం ద్వారా గర్భధారణకు ముందు, సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,

చేయించుకోవాల్సిన వైద్య పరీక్షలపై అవగాహన పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరేష్, డిప్యూటీ డీఎంహెచ్వోలు, ప్రోగ్రామ్ అధికారులు, వైద్యాధికారులు, ఏఎన్ఎంలు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, ప్రైవేట్ మరియు ప్రభుత్వ ప్రసూతి వైద్య నిపుణులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విశ్రాంత ఉద్యోగుల ఆత్మీయ భేటీ

విశ్రాంత ఉద్యోగుల మాస సమావేశం ఘనంగా – సమస్యలపై చర్చ, జన్మదిన వేడుకలు నిర్వహణ

రామచంద్రపురం ,ఏప్రిల్ 8 (వుదయం)

రామచంద్రపురం యూనిట్ పరిధిలో విశ్రాంత ఉద్యోగుల మాస సమావేశం శ్రీ పి. రాంరెడ్డి గారి అధ్యక్షతన స్నేహపూర్వక వాతావరణంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశంలో విశ్రాంత ఉద్యోగుల సంక్షేమం, పెన్షన్ సమస్యలు, ఆరోగ్య సదుపాయాలు, ప్రభుత్వ పథకాల అమలు వంటి పలు ముఖ్య అంశాలపై విస్తృతంగా చర్చించారు.సమావేశాన్ని ఉద్దేశించి పలువురు సభ్యులు మాట్లాడుతూ, విశ్రాంత ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించేందుకు సంఘం ఐక్యంగా పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా పెన్షన్ సవరణలు, వైద్య సేవల మెరుగుదల, వృద్ధులకు ప్రత్యేక సంక్షేమ కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా ఈ నెలలో జన్మదినం ఉన్న సభ్యులు రామకృష్ణరాజు, రామచంద్రయ్య, మధుసూదనరావు, వెంకటరమణాచార్యులు, జి. బస్వరాజు, లీలావతి, ఏ.నీ. నర్సయ్య తదితరులను పుష్పగుచ్ఛాలు, శాలువాలతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుక సభ్యుల మధ్య ఆప్యాయతను మరింత బలపరిచింది.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు టి. నాగభూషణం, యూనిట్ ప్రధాన కార్యదర్శి చ. రాములు, మధుసూదన శర్మ, బుచ్చిరెడ్డి, విఠలాచారి, బాపురావు, శంకర్, శంకరంగౌడ్, పోచయ్య, ప్రవీణ, సుగుణ, హైమావతి, శంకరయ్య, సంగప్ప, కే.ఎల్. రవీందర్, విఠల్ మల్లేష్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.సమావేశం ముగింపులో సంఘాన్ని మరింత బలోపేతం చేసి, విశ్రాంత ఉద్యోగుల హక్కుల కోసం కృషి చేయాలని సభ్యులు సంకల్పం వ్యక్తం చేశారు.

ప్రైవేటు ఆసుపత్రుల్లో పేదలతో తక్కువ ఫీజులు తీసుకోవాలి

డాక్టర్ల సమావేశంలో
జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల ఏప్రిల్ 08 (వుదయం ప్రతినిధి)

జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు మెరుగైన వైద్య సహాయం అందించేందుకు డాక్టర్లు కృషి చేయాలని, నిబంధనల ప్రకారం బాధ్యతయుతంగా విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ఆరోగ్య వారోత్సవాల నేపథ్యాన్ని పురస్కరించుకొని బుధవారం సేఫ్ మదర్ హుడ్ (సురక్షిత మాతృత్వం) కార్యక్రమాలు నిర్వహించగా, జిల్లాలోని అన్ని వైద్యశాలల డాక్టర్లు, ఇతర వైద్యాధికారులతో కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. అన్ని ఆసుపత్రులు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం రిజిస్టర్ కావాలని, లింగ నిర్ధారణ పరీక్షలు చట్ట ప్రకారం నేరం కాబట్టి ప్రజలకు అవగాహన కలిగేలా ప్రతి ఆసుపత్రిలో బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో ఏటా పదివేలకు పైగా ప్రసవాలు జరుగుతుండగా ఇందులో సుమారు 5000 ప్రభుత్వ ఆసుపత్రిలలో జరుగుతున్నాయన్నారు. మిగిలిన వాటిలో 2500కు పైగా ప్రైవేట్ ఆసుపత్రుల్లో ప్రసవాలు జరుగుతుండగా, మరో 2500 పైగా ప్రసవాలు ఇతర ప్రాంతాల్లో జరుగుతున్నట్లు తెలిసిందన్నారు. గర్భిణి స్త్రీల వివరాలు ఆయా ప్రాంతాల్లోనే ఆశా, అంగన్వాడీ కార్యకర్తలకు తెలుస్తుంది. కాబట్టి ప్రతి ఒక్క గర్భిణి జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవం చేసుకునేలా పెద్ద ఎత్తున అవగాహన కలిగించాల్సి ఉందన్నారు.

ప్రైవేట్ ఆసుపత్రుల్లో సాధారణ, శస్త్ర చికిత్సల ప్రసవాలతో పాటు ఇతర వైద్య సేవలకు తీసుకునే ఫీజుల వివరాలతో ఆయా వైద్యశాలలలో బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నిరుపేద ప్రజలు వైద్యం కోసం తమ ఆసుపత్రులకు వచ్చినప్పుడు ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలు మానవతా దృక్పథంతో వారికి తక్కువ డబ్బులతో చికిత్స అందజేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. ఆసుపత్రుల్లో బయోమెడికల్ వేస్టేజీ నిర్వహణ పకడ్బందీగా ఉండాలని, వైద్యశాలల పరిసరాలు పరిశుభ్రతతో ఉండేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు.

టీబీ స్క్రీనింగ్ లో జోగులాంబ గద్వాల జిల్లా వెనుకబడిందని, క్షయ రోగులకు ప్రభుత్వం నుంచి అందే సహకారాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే వివిధ కార్యక్రమాలన్నింటిలోనూ ప్రైవేట్ వైద్యశాలల యాజమాన్యాలు కూడా పాలుపంచుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా 99 రోజుల కార్యక్రమాల్లో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాల గురించి డిఎంహెచ్వో సంధ్య కిరణ్మయి వివరించారు. అనంతరం సేఫ్ మదర్ హుడ్, గృహ ఆధారిత నవజాత శిశు సంరక్షణ, తదితర అంశాలపై ముద్రించిన గోడపత్రికలను జిల్లా కలెక్టర్ సంబంధిత వైద్యాధికారులతో కలిసి విడుదల చేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు ఇందిర, ప్రోగ్రాం అధికారులు ప్రసూన రాణి, రాజు, ఇతర వైద్యాధికారులు, ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల డాక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులకు ఆశీస్సులు

ఆడపడుచు పెళ్లి కానుక – ₹10,116

రాచూరు గ్రామ సర్పంచ్ గున్నెల శ్రీనివాస్

వెల్దండ ఏప్రిల్ 8 (వుదయం))

మండల పరిధిలో రాచూరు గ్రామ సర్పంచ్ గున్నెల శ్రీనివాస్ గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ నిలబెట్టుకుంటున్నారు బుధవారం రాచూరు గ్రామానికి చెందిన దుబ్బ రాములు సాయమ్మ దంపతుల రెండవ కుమార్తె మమత పెళ్లికి కానుకగా 10116 రూపాయలు పెళ్లి పందిరి క్రింద కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ సురేష్‌రెడ్డి,గంగ దారి రమేష్, గంగాధరి శ్రీనివాస్, మదార్, వెంకోబా, అర్జున్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు

ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు గ్రామస్తులు పెళ్లికి ఆసరా అయిన సర్పంచుకు కృతజ్ఞతలు తెలిపారు

కలికోట సూరమ్మ చెరువు ప్రాజెక్ట్ పనులు ముమ్మరం

ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పనుల పురోగతిపై ఇరిగేషన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

కోరుట్ల ఏప్రిల్ 08 (వుదయం ప్రతినిధి)

కలికోట సూరమ్మ చెరువు ప్రాజెక్ట్ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఇరిగేషన్ అధికారులతో కలికోట సూరమ్మ ప్రాజెక్టు పనులు పరిశీలించి సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ప్రాజెక్ట్ పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించిన ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పనుల వేగాన్ని పెంచాలని అధికారులకు కాంట్రాక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు వచ్చే వర్షాకాలం ప్రారంభానికి ముందే ప్రాజెక్ట్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు వేములవాడ నియోజకవర్గ పరిధిలోని మేడిపల్లి భీమారం కథలాపూర్ మండలాల రైతులకు సాగు త్రాగునీటి అవసరాలను తీర్చే కీలక ప్రాజెక్ట్ అయిన కలికోట సూరమ్మ చెరువు అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని పనుల అమలు పర్యవేక్షణకు ప్రతి 11 రోజులకు ఒకసారి సమీక్ష సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు ఈ సమావేశాల్లో పనుల పురోగతి ఎదురవుతున్న సమస్యలు వాటి పరిష్కార మార్గాలపై చర్చించి వేగవంతమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు ఈ ప్రాజెక్ట్ పూర్తయితే సుమారు 43 వేల ఎకరాలకు సాగునీరు అందనున్నట్లు అధికారులు తెలిపారు దీంతో ప్రాంతీయ రైతులకు భారీగా లాభం చేకూరనుంది ఇప్పటికే ప్రాజెక్ట్‌కు సంబంధించిన కుడి ఎడమ కాలువల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ పూర్తయిందని త్వరలోనే కాలువల నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని వెల్లడించారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తో పాటు ప్రజా ప్రతినిధులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

నర్సములకు కాంగ్రెస్ పార్టీ అండ పరామర్శించిన మండల అధ్యక్షులు

- **హన్మంత్ రావు పాటిల్అధ్యక్షులు హన్మంత్ రావు పాటిల్**

జహీరాబాద్ ఏప్రిల్ 8 (వుదయం)

ఝరాసంగం*: మండలంలోని ఝరాసంగం గ్రామానికి చెందిన రిపోర్టర్ రాయికోటి నర్సములు ఇటీవల బాత్ రూమ్ లో కాలు జారీ పడిన ప్రమాదంలో గాయపడి ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయిన విషయం తెలుసుకొని బుధవారం నాడు జహీరాబాద్ పట్టణం లోని జర్నలిస్ట్ కాలనీ లో ఇంటికి వెళ్లి పరామర్శించిన ఝరాసంగం మండల పెద్దలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హన్మంత్ రావు పాటిల్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయి కోటి నర్సములు తర్వాగా కోలుకోవాలని.మంచి ఆరోగ్యం తో బయటకు రావాలని కోరుతున్నాను తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంగ్రామ్ పాటిల్ డప్పూర్ సంగమేష్, వేణుగోపాల్ రెడ్డి, ఆస్సర్ తదితరులు పాల్గొన్నారు.

అందరి కృషితోనే అగ్రగామిగా దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రి

దుబ్బాక ఏప్రిల్ 8 (వుదయం)

:అందరి కృషితోనే దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించి రాష్ట్రంలో ఉత్తమ స్థాయిలో నిలపడం జరిగిందని సూపరింటెండెంట్ డాక్టర్ హేమ్రాజ్ సింగ్ అన్నారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక వంద పడకల ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆస్పత్రిలోని అన్ని విభాగాల సిబ్బంది సహకారంతో దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రికి మూడు రకాల అవార్డులు రావడం జరిగిందన్నారు. ఆసుపత్రిలోని శానిటేషన్, ఆరోగ్య మిత్ర, ఆరోగ్యశ్రీ సిబ్బందితో పాటు ఆసుపత్రిలోని వైద్య సిబ్బంది సహకారంతో రాష్ట్రంలో ఉత్తమ సేవలు అందించి మూడు అవార్డులను గెలుచుకోవడం జరిగిందన్నారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరిస్తున్న రాజకీయ నాయకులకు, మీడియా మిత్రులకు, వైద్య సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం మరింత సహకరిస్తే మోకాళ్ళ చిప్పల మార్పిడితో పాటు కంటి ఆపరేషన్లు ఆస్పత్రిలో చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు.ప్రతి ఒక్కరు ప్రభుత్వ ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

పెన్షన్ ప్రధాత నకారా...

టీ పెన్షనర్ల రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్



జగిత్యాల ఏప్రిల్ 8 (వుదయం ప్రతినిధి)

సుప్రీం కోర్టు ద్వారా పింఛను పొందడం ఉద్యోగి ప్రాథమిక హక్కుగా పెన్షనర్ల తరపున తీర్పు పొందడానికి కారకుడై న ధర్మ స్వరూప్ నకారా జయంతి వేడుకలు తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు బుధవారం జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన నకారా జన్మదిన వేడుకల సందర్భంగా మార్చి మాసంలో రిటైర్ అయిన ఉద్యోగులు కొమురయ్య ఆంజనేయులు గంగాదర్ తదితరులను సన్మానించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ విచ్చేశారు అనంతరం అయన మాట్లాడుతూ పెన్షనర్ల హక్కుల కోసం తమ రాష్ట్ర అధ్యక్షులు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో రాజీ లేని పోరాటం చేస్తామన్నారు టీజీ ఎంప్లాయిస్ జేఏసీ పిలుపు మేరకు రిటైరయిన వారి బెనిఫిట్స్ చెలింపు నకు పీఆర్సీ ఆరోగ్య కార్డులు తదితర డిమాండ్ల సాధన కోసం ఏప్రిల్ 17 నుంచి దశల వారీగా ఉద్యమిస్తామని ప్రకటించారు ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పిసి హన్మంత్ రెడ్డి కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం ఉపాధ్యక్షులు ఎండి యాకూబ్ ప్రకాష్ రావు కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందం సత్యనారాయణ మెట్ పల్లి అధ్యక్షులు కుందేళ్ల మురళి ధర్మపురి అధ్యక్షులు కండ్లె గంగాదర్ జగిత్యాల యూనిట్ అధ్యక్షులు బి రాజేశ్వర్ మల్యాల అధ్యక్షులు ఎండి యాకూబ్ రెవిన్యూ తదితరులు పాల్గొన్నారు

కన్నవారికి చట్ట కవచం నిరాదరిస్తే... జీతంలో కోత...

అసెంబ్లీలో బిల్లును ఆమోదించిన ప్రభుత్వం...
వయోవృద్దుల కమిషన్ ఏర్పాటు...
వృద్ధ తల్లిదండ్రులకు ఊరట...

జగిత్యాల ఏప్రిల్ 07 (వుదయం ప్రతినిధి)

ఉమ్మడి జిల్లాలో కన్న వారిని నిరాదరిస్తున్న ఘటనలు హృదయ విదారకంగా ఉంటున్నాయి తల్లిదండ్రులను వేర్వేరు సందర్భాల్లో అంతమొందించిన దారుణాలు సైతం చోటు చేసుకోవడం బాధాకరం అయిన వాళ్ళున్నా తనను ఆదరించడం లేదని మదనపడి భారమైన నిర్ణయాలు తీసుకుంటూ ఉమ్మడి జిల్లాలో కొందరు వృద్ధులు ఉరి పెట్టు కోవడం సజీవ దహనం చేసుకోవడం బావుల్లో కెనాల్లో దూకి ఆత్మహత్యలు చేసుకుంటున్న ఉదంతాలు ఉంటున్నాయి పెన్షన్ డబ్బులు ఇవ్వడం లేదని పడుకున్న వృద్ధురాలిని కన్న కొడుకే చంపిన హృదయ విదారక ఉదంత మొకటి జగిత్యాల మండలంలో ఒక వృద్ధురాలు నిరాధరణ కు గురవుతూ జీవితం మీద విరక్తి చెంది తన మంచాన్నే చితిగా భావించి సజీవ దహనం చేసుకుంది వెల్గటూర్ మండలంలోని ఓ గ్రామానికి చెందిన తమ ఆస్తులను బలవంతంగా స్వాదీనం చేసుకొని కొట్టుతూ ఇంట్లోంచి కొడుకు గెంటి వేశాడని.తన కొడుకు తో ప్రాణ భయం ఉందని జిల్లా సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు హరి అశోక్ కుమార్ సాయంతో వృద్ధ తల్లిదండ్రులు ఎస్పీని ఆశ్రయించగా వెల్కటూర్ పోలీసులు కొడుకు పై కేసు నమోదు చేశారు ధర్మపురి పుణ్య క్షేత్రం కు వెళ్లుదామని నిజామాబాదు కు చెందిన వృద్ధ తండ్రిని ఆయన కొడుకు జగిత్యాల బస్ స్టాండు లో విడిచి వెళ్లగా సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆ రాత్రి తన ఇంటిలో ఆశ్రయమిచ్చి మరుసటి రోజు ఆ వృద్ధుడిని నిజామాబాదు తీసుకువెళ్లి ఆ కొడుకు కోడలుకు కౌన్సిలింగ్ ఇచ్చి అప్పగించి వచ్చారు గంగాధర మండలానికి చెందిన పోలీసు కానిస్టేబుల్ తండ్రి కూడా తనను పట్టించుకోవడం లేదంటూ వాపోయారు జగిత్యాల జిల్లా మల్యాల మండలంలో క్యాన్సర్ వ్యాధి తో బాధపడుతున్న వృద్ధ తండ్రిని ప్రజా ప్రతినిధిగా పని చేసిన కొడుకు పట్టించు కోవడం లేదని ఆర్డీవో తీర్పు జారీ చేసినా బేఖాతరు చేస్తున్నాడని మళ్ళీ ఆర్డీవో కు ఫిర్యాదు చేశారు జగిత్యాల జిల్లాలో నిరాధరణకు గురవుతున్న పలువురు వృద్ధులు సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ను ఆశ్రయిస్తున్నారు కొడుకులు కోడళ్ళు కూతుర్లు వారసులకు అసోసియేషన్ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ చేస్తూ వినని పక్షంలో ఆర్డీవో కు ఫిర్యాదు కేసులు దాఖలు చేస్తున్నారుఉమ్మడి జిల్లాలో నిత్యం ఇలాంటి ఎన్నో సంఘటనలు వెలుగు చూస్తున్నాయి వృద్ధుల పోషణ చట్టం 2007 అమలులో ఉన్నా వారికి అనుకున్న విధంగా పరిష్కారం అన్ని చోట్ల లభించడం లేదు నిరాధరణకు గురవుతున్న వృద్ధ తల్లిదండ్రులకు జిల్లాల్లో ప్రభుత్వంచే గుర్తింపు పొందిన తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అనే సంస్థ ఆసరాగా నిలుస్తోంది అసోసియేషన్ ప్రతినిధులను వయోవృద్ధులు కలుస్తూ వారికి ఫిర్యాదులు ఇస్తే వారి కొడుకులు కోడళ్ళను పిలిపించి కౌన్సిలింగ్ ఇస్తూ కొన్ని కేసులను పరిష్కరిస్తున్నారు ఇక కౌన్సిలింగ్ కు వినని వారిపై సంబందించిన ట్రిబ్యునల్ చైర్మన్ అయిన రెవిన్యూ డివిజనల్ అధికారుల వద్ద ఫిర్యాదులు చేస్తున్నారు గత ఏడాది లో జగిత్యాల జిల్లాలో 66 కేసులు సిరిసిల్ల లో 36 కేసులు కరీంనగర్ లో 48 పెద్దపల్లి లో 32 ఫిర్యాదులు చేశారు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 94 మంది కేసులు పరిష్కారం చేయగా 88 కేసులు ఇంకా విచారణ దశ లో ఉన్నట్లు తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ తెలిపారు ఈ క్రమంలో తల్లి దండ్రులను నిరాధరణకు గురి చేస్తే ప్రభుత్వం ఊరుకోదని కఠిన చర్యలు తీసుకుంటామని ఇటీవల జనవరి మాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించిన వృద్ధుల డే కేర్ సెంటర్లను ప్రారంభించిన ప్రకటించారు ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీ లో తెలంగాణ ఉద్యోగుల తల్లిదండ్రుల పోషణ జవాబుదారీ తనం పర్యవేక్షణ చట్టం 2026 బిల్లు అసెంబ్లీ లో ఆమోదం పొందింది ప్రభుత్వం ఒక ప్రధాన కమిషనర్ ఇద్దరు కమిషనర్ల తో వయోవృద్ధుల కమిషన్ ఏర్పాటు చేయనుంది ఈ బిల్లులో తల్లిదండ్రులను పట్టించుకోకుండా వదలి వేసే ఉద్యోగుల వేతనాల్లో నుంచి గరిష్టంగా 10వేల రూపాయల మేరకు కోత విధించి తల్లి దండ్రుల పోషణ నిమిత్తం వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తారు ఇది కేవలం ప్రభుత్వ ఉద్యోగులకే కాకుండా ప్రభుత్వ రంగ కార్పొరేషన్లు పంచాయతీ రాజ్ మున్సిపల్ శాఖల్లో పని చేసే అధికారులు ఉద్యోగులు సిబ్బందికి కూడా వర్తిస్తుంది ప్రభుత్వం నిర్ణయించిన జిల్లా కలెక్టర్ లేదా జిల్లా మేజిస్ట్రేట్ కు తల్లి లేదా తండ్రి లేదా ఇరువురు దరఖాస్తు చేసుకోవాలి దరఖాస్తు అందిన 60రోజుల్లో పరిష్కారం చూపుతారు అ తరువాత వచ్చే నెల నుంచి ఆ ఉద్యోగి వేతనం నుంచి తల్లిదండ్రుల బ్యాంకు ఖాతాలో జమ అయ్యేలా ఉత్తర్వులు జారీ చేస్తారు చట్ట రూపం దాల్చిన తరువాత ఏర్పాటు అయ్యే వయోవృద్ధుల కమిషన్ కు హైకోర్టు మాజీ న్యాయమూర్తి లేదా మరొకరిని కమిషనర్ గా నియమించనున్నారు అసెంబ్లీ లో ఆమోదం పొందిన పోషణ చట్టం మేరకు జిల్లా కలెక్టర్ లేదా జిల్లా మేజిస్ట్రేట్ కు తల్లి లేదా తండ్రి లేక ఇరువురూ దరఖాస్తు చేసుకుంటే 60 రోజుల్లో పరిష్కారం చేస్తారు*చట్టం చుట్టమవ్వాలి*...*హరి అశోక్ కుమార్ న్యాయవాది రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షులు సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా* కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏ చట్టాలు తీసుకొచ్చినా ఆ చట్టాలు చుట్టం కావాలి జిల్లాలో చాలా చోట్ల తల్లిదండ్రులు తమ కన్న వారి చేతిలో నిరాధరణకు గురవ్వుతూ మా సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ను ఆశ్రయిస్తున్నారు వయోవృద్ధుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన తల్లిదండ్రులు వయోవృద్ధుల రక్షణ.పోషణ చట్టం కు తోడుగా తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగుల తల్లిదండ్రుల పోషణ జవాబు దారీ తనం పర్యవేక్షణ చట్టం 2026 బిల్లును అసెంబ్లీ లో ప్రవేశ పెట్టడం కన్న వారికి చట్టం కవచంలా వృద్ధులకు ఊరట నిచ్చేలా ఉంది అయితే ఈ చట్టాల్లో శిక్షలు జరిమానాలు పెంచుతూ ట్రిబ్యునల్ అధికారులైన ఆర్డీవోల తీర్పు లు బేఖాతర్ చేస్తున్న కొడుకులు కూతుర్లు వారసులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సెక్షన్ 21(2)(5) ప్రకారం వృద్ధుల నుండి ఫిర్యాదు లు అందిన వెంటనే పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలని మా అసోసియేషన్ తరపున కోరుతున్నాం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లకు కృతజ్ఞతలు వయోవృద్ధుల కమిషన్ లో కమిషనర్ల పోస్టుల్లో మా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర స్థాయి రిటైర్డ్ ఉన్నతాధికారి పి నర్సింహా రావుకు అవకాశం ఇస్తే వయోదికులకు సత్వర న్యాయం జరుగుతుందని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని కోరుతున్నాం

జిల్లాలో అభివృద్ధి పనులు వేగవంతంగా నాణ్యతతో కొనసాగాలి...

జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్

జగిత్యాల ఏప్రిల్ 08 (వుదయం ప్రతినిధి)

జిల్లాలో అభివృద్ధి పనులు వేగవంతంగా నాణ్యతతో కొనసాగాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ సూచించారు ఈ మేరకు బుధవారం బీర్పూర్ మండలంలోని నరసింహులపల్లి గ్రామంలో జరుగుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు ఈ సందర్భంగా పనుల పురోగతిని సమగ్రంగా ఆరా తీసిన జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ కార్మికుల హాజరు నమోదు విధానం ఎన్ ఎం ఎం ఎస్ యాప్ పరిశీలన జియోట్యాగింగ్‌తో ఫోటో క్యాప్చరింగ్ ప్రక్రియలను పరిశీలించారు పనుల వద్ద కార్మికుల హాజరు సరైన రీతిలో నమోదు చేయాలని ఎలాంటి లోపాలు చోటు చేసుకోకుండా పర్యవేక్షణ బలోపేతం చేయాలని అధికారులకు సూచించారు ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ కార్మికులకు సముచిత ఉపాధి కల్పించడమే లక్ష్యమని ప్రతి అర్హుడికి పని దొరికేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు అనంతరం బీర్పూర్ మండల కేంద్రంలో నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు ఇండ్ల నిర్మాణ పనులు నిర్దేశిత కాలవ్యవధిలో పూర్తి చేయాలని లబ్ధిదారులకు వీలైనంత త్వరగా గృహాలు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని ఆదేశించారు తదుపరి నిర్మాణంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పి హెచ్ సి) భవనాన్ని కూడా పరిశీలించి పనులు నాణ్యత తో పాటు వేగంగా పూర్తి చేయాలని సూచించారు గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించడంలో ఈ కేంద్రం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రజలందరికి నాణ్యమైన మెరుగైన వైద్యం అందే విధంగా వైద్యులు అందరు కూడా కృషి చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ రఘువరన్ హౌసింగ్ పీడీ ప్రసాద్ ఈఈపీఆర్ లక్ష్మణ్ రావు తహసీల్దార్ ఎంపీడీఓ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

భార్యను వేధింపులకు గురి చేసి ఆత్మహత్యకు ప్రేరేపించిన భర్త

5 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష 2 వేల రూపాయల జరిమానా

కోరుట్ల ఏప్రిల్ 08 (వుదయం ప్రతినిధి)

కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో భార్యను వేధింపులకు గురి చేసి ఆత్మహత్యకు ప్రేరేపించిన భర్తకు 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధిస్తూ గౌరవ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి మెట్పల్లి డి నాగేశ్వరరావు కీలక తీర్పును వెలువరించారు వివరాలలోకి వెళితే... మెట్పల్లి గ్రామానికి చెందిన డొక్క దాదయ్య కుమార్తె లక్ష్మిని కోరుట్ల పట్టణంలోని చింతలవాడకు చెందిన గంధం స్వామితో వివాహం జరిపించారు గంధం స్వామి మద్యానికి బానిసై ప్రతిరోజూ మద్యం సేవించి భార్యను వేధిస్తూ శారీరకంగా హింసించేవాడు తేదీ 21 8 2015 ఉదయం సుమారు 4 గంటల సమయంలో కూలి డబ్బుల విషయమై భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది కూలి డబ్బులు 600 వందల రూపాయలు ఇవ్వాలని లక్ష్మి అడగగా భర్త స్వామి నిరాకరించాడు దీంతో డబ్బులు ఇవ్వకపోతే చచ్చిపోతానని లక్ష్మి చెప్పగా భర్త లైటర్ ఇచ్చి పోయి చచ్చిపో అని ప్రేరేపించాడు దీంతో మనస్తాపానికి గురైన లక్ష్మి లైటర్ తో నిప్పంటించుకొని ఆత్మహత్య కు యత్నించింది వెంటనే ఆసుపత్రికి తరలించినప్పటికీ చికిత్స పొందుతూ మృతి చెందింది మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కోరుట్ల పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసిన అప్పటి సబ్ ఇన్స్పెక్టర్ జగదీష్ కేసును సమగ్రంగా దర్యాప్తు చేసి నిందితుడు గంధం స్వామి (38) ను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచారు కోర్టులో విచారణ అనంతరం నిందితుడు గంధం స్వామి దోషిగా తేలడంతో గౌరవ న్యాయస్థానం 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు 2 వేల రూపాయలు జరిమానా విధించింది ఈ కేసులో నిందితునికి శిక్ష పడటంలో కృషి చేసిన అదనపు పీపీ ఆనంద్ దర్యాప్తు అధికారి ఎస్సై జగదీష్ సిఎంఎస్ ఎస్సై శ్రీకాంత్ కోర్టు కానిస్టేబుల్ వినోద్ లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా రెండవ సారి నియామకమైన సురభి నవీన్

కోరుట్ల ఏప్రిల్ 08 (వుదయం ప్రతినిధి)

భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా రెండవసారి బాధ్యతలు స్వీకరించిన అనంతరం తన స్వగ్రామమైన కోరుట్ల పట్టణానికి బుధవారం మొదటిసారిగా విచ్చేస్తున్న సందర్భంగా సురభి నవీన్ కుమార్ కు కోరుట్ల నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు మెట్ పల్లి పట్టణ అయ్యప్ప స్వామి దేవాలయం నుండి బారి బైక్ ర్యాలీగా బయలుదేరి కోరుట్ల పట్టణంలోని ఆయన ఇంటి వరకు ర్యాలీగా విచ్చేశారు కోరుట్ల బస్ స్టేషన్ ఔట్ గేట్ వద్ద నిర్వహించిన కార్నర్ మీటింగ్ లో కార్యకర్తలను ఉద్దేశించి సురభి నవీన్ కుమార్ మాట్లాడుతూ బిజెపి అంటేనే కార్యకర్తల పార్టీ అని కార్యకర్తలు లేకుంటే ఏ నాయకుడు లేదు అని ఏ కార్యకర్తకు కష్టం వచ్చిన మీ కుటుంబ సభ్యులుగా మీ తోడుంటానని నా చివరి శ్వాస వరకు కాషాయాన్ని విడిచేది లేదని ఎన్ని అడ్డంకులు సృష్టించిన ఎదురొడ్డి పోరాడుతానని తెలియజేశారు తనపై నమ్మకంతో తనకి రెండవ సారి బాధ్యత ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ సంగ పెద్దలకి ధన్యవాదాలు తెలియజేశారు అనంతరం వారి నివాసం వరకు బైక్ ర్యాలీగా బయలుదేరారు బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా రెండవసారి బాధ్యతలు స్వీకరించినందుకు బిజెపి శ్రేణులు సన్మానించారు ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

జిల్లాలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

గద్వాల ఏప్రిల్ 07 (వుదయం ప్రతినిధి)

యాసంగి 202526లో రైతులు పండించిన మొక్కజొన్న పంటలను కొనుగోలు చేసేందుకు రెండు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ చంద్రమౌళి బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు. గద్వాల జిల్లాలోని ఐజ, శాంతినగర్ సొసైటీలలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే గద్వాల మార్కెట్ యార్డ్ పరిధిలో కూడా మొక్కజొన్న కేంద్రాలు తెరవడం జరుగుతుందని, రైతులు మొక్కజొన్నలను దళారులకు అమ్మి నష్టపోకూడదని, ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కేంద్రాలలో అమ్ముకొని గిట్టుబాటు ధర పొందాలన్నారు.

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన...

ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్

జగిత్యాల ఏప్రిల్ 08 (వుదయం ప్రతినిధి)

జగిత్యాల అర్బన్ మండలం మోతే గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 15 లక్షల రూపాయల తో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం అదే గ్రామానికి చెందిన సిర్ర నర్మద మోహన్ లకు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ద్వారా ఇందిరమ్మ ఇంటి ప్రొసీడింగ్ పత్రం అందుకొని బుధవారం ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశం చేపట్టగా ఇట్టి ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ వేడుకల కు హాజరై శుభాకాంక్షలు తెలియజేసి చీరను కానుకగా అందజేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు అవడమే కాకుండా అదనంగా 1200 ఇండ్లు మంజూరు చేశారు జగిత్యాల పట్టణంలో 4520 డబల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి మౌలిక సదుపాయాల కల్పన చేయటం జరిగింది జగిత్యాల కు ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 5 కోట్లు మంజూరు అయ్యాయి అభివృద్ధి కోసం ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నా నని విమర్శలకు అభివృద్ధి పనులతో సమాధానం చెప్తానని ఇందిరమ్మ ఇండ్ల మంజూరు తో పేదల ఇంటి కల సాకారం అయిందని అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ఈ ప్రభుత్వంలో మోతే గ్రామానికి దాదాపు కోటి రూపాయల నిధులు మంజూరు అయ్యాయన్నారు ఈ కార్యక్రమం లో ఎంపీడీవో విజయ లక్ష్మి ఎంపిఓ వాసవి మార్కెట్ కమిటీ చైర్మెన్ గడ్డం నారాయణ రెడ్డి సర్పంచ్ మహేష్ ఉప సర్పంచ్ చందు సీనియర్ నాయకులు సురేందర్ రావు మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ కొలుగూరి దామోదర్ రావు మాజీ సర్పంచ్ లు జంబర్తి శంకర్ రాజేశ్వర్ రెడ్డి మాజీ ఎంపిటిసి రాజశేఖర్ రెడ్డి సర్పంచ్ లు గంగాధర్ దమ్మ మల్లారెడ్డి మోహన్ రెడ్డి ఆయిల్నేని నరేందర్ రావు మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ నక్కల రవీందర్ రెడ్డి బాల ముకుందం మల్లారెడ్డి వార్డు సభ్యులు శ్రీరామ్ భిక్షపతి మాజీ ఉప సర్పంచ్ వెంకటేశ్ బంద సంజయ్ గంగారెడ్డి గంగ మల్లయ్య శేఖర్ పిట్ట గంగాధర్ తుమ్మ గంగాధర్ ఏఈ విజయ్ కార్యదర్శి ప్రమోద్ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు

ఖాదీ బోర్డు ఆవరణలో పిచ్చి మొక్కల తొలగింపు...

మున్సిపల్ చైర్మన్ మైలారం లింబాద్రి

మెట్ పల్లి ఏప్రిల్ 08 (వుదయం ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 19వ వార్డు ఖాదీ ఆవరణలో పిచ్చి మొక్కలు గడ్డి విపరీతంగా పెరిగి పోవటం వలన జెసిబి ద్వారా పారిశుద్ధ్య పనులు చేపట్టి పిచ్చి మొక్కలను గడ్డిని మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి పర్యవేక్షణలో తొలగించారు అనంతరం చైర్మన్ మాట్లాడుతూ 19 వార్డు ఖాది ఆవరణ ఇళ్ల మధ్యలో పిచ్చి మొక్కలు గడ్డి పెరిగిపోవటం వలన జెసిబి ద్వారా తొలగించి క్లీనింగ్ చేయించడం జరిగిందని వార్డులలో ఎప్పటికప్పుడు మురికి కాలువలు తీయించి లిఫ్ట్ చేయించాలని పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు ఆదేశించినారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ బొడ్ల ఆనంద్ బత్తుల నరేష్ మాసుల ప్రవీణ్ ఖాజా అజీమ్ నునుగొండ నరేష్ నాయకులు ముఖీమ్ దివకొండ విష్ణు సానిటరీ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్ ముజీబ్ మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు

అంగన్‌వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్ల పంపిణీ చేసిన

అలంపూర్ ఏప్రిల్ 07 (వుదయం ప్రతినిధి)

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలో అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి, పౌష్టికాహార పంపిణీని మరింత సమర్థవంతంగా పర్యవేక్షించడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని అలంపూర్ ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆలంపూర్ నియోజకవర్గంలోని ఉండవెల్లి, అయిజ, మానవపాడు, అలంపూర్, ఎర్రవల్లి మండలాల్లోని వివిధ గ్రామాల్లో విధులు నిర్వహిస్తున్న అంగన్‌వాడీ టీచర్లకు ఆయన బుధవారం 226 మొబైల్ ఫోన్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంగన్‌వాడీ టీచర్లు నిత్యం క్షేత్రస్థాయిలో ఉంటూ గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు, విద్యార్థులకు మెరుగైన పౌష్టికాహారం అందేలా చూడాలని పిలుపునిచ్చారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ అధికారులు,

విద్యుత్ ఆర్టిసన్ ఉద్యోగుల సమ్మె ప్రారంభం

గద్వాల ఏప్రిల్ 08 (వుదయం ప్రతినిధి)

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామని విద్యుత్ ఆర్టిసన్ ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్ శివప్రసాద్ తెలిపారు. ఆర్టిసన్ ఉద్యోగులకు తక్షణమే ఏపీ ఎస్ ఇబీ (APSEB)రూల్స్ వర్తింపజేసి, విద్యార్హతను బట్టి కన్వర్షన్ చేయాలని, 04122016 నుండి మిగిలిపోయిన కార్మికులను ఆర్టిసన్లు గా గుర్తించాలని, పీసురేటు కార్మికులకు 30 రోజుల పని దినాలను కల్పించి జీవో. నెం.11 ప్రకారం వేతనాలు అమలు చేసి తమ డిమాండ్లను పరిష్కరించే వరకు తమ సమ్మె కొనసాగుతుందని జిల్లా చైర్మన్ శివప్రసాద్ తెలిపారు. తెలంగాణ విద్యుత్ ఆర్టిసన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జోగులాంబ గద్వాల జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆర్టిసన్ ఉద్యోగులు తమ విధులను బహిష్కరించి బుధవారం పట్టణంలోని డివిజనల్ ఇంజనీర్ కార్యాలయం ముందు సమ్మె చేపట్టారు. పలు దఫాలుగా తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ధర్నాలు నిర్వహించిన కూడా విద్యుత్ యాజమాన్యం, ప్రభుత్వం తమ నాయకుల తో చర్చలు జరుపకుండా డిమాండ్లను పరిష్కరించకపోవడం తో బుధవారం ఆర్టిసన్ ఉద్యోగులు సమ్మె బాట పట్టారు. విద్యుత్ యాజమాన్యం తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేవరకు సమ్మె కొనసాగుతుందని జేఏసీ జిల్లా కోచైర్మన్ రాజు, కన్వీనర్ రఫీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ రాముడు, జిల్లా ఆర్టిసన్ జేఏసీ నాయకులు రామకృష్ణ,

పెద్ద ధన్వాడ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి

అలంపూర్ ఏప్రిల్ 08 (వుదయం ప్రతినిధి)

జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలంలోని పెద్దధన్వాడ గ్రామానికి రోడ్డు, బస్సు సౌకర్యం సమస్యపై ఆలంపూర్ ఎమ్మెల్యే విజేయుడు బుధవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ని కలిసి వివరించారు. ఈ సమావేశం లో గ్రామ యువత, పెద్దలు, రైతులు కలిసి పాల్గొని, చాలా సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న ఇబ్బందులను కలెక్టర్ కి తెలియజేశారు. ముఖ్యంగా రోడ్డు లేకపోవడం, బస్సు సౌకర్యం లేకపోవడం వల్ల విద్య, వైద్యం, వ్యవసాయం వంటి రంగాల్లో ఎదురవుతున్న సమస్యలను వివరించారు. కలెక్టర్ మా సమస్యలను శ్రద్ధగా విని, వీటిపై తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మా గ్రామానికి త్వరలోనే రోడ్డు నిర్మాణం పూర్తి చేసి, బస్సు సౌకర్యం అందించాలని గ్రామ ప్రజలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువత, రైతులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

హనుమాన్ దేవాలయ హుండీ లెక్కింపు...

కోరుట్ల ఏప్రిల్ 08 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణం బస్టాండ్ రోడ్ లో గల శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం లో బుధవారం మధ్యాహ్నం హుండీ లెక్కింపు కార్యక్రమం దేవాదాయ ధర్మాదాయ జగిత్యాల డివిజన్ పరిశీలకులు ఆర్ ప్రవీణ్ కుమార్ పర్యవేక్షణలో నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇట్టి హుండీ లెక్కింపులో 43 వేల 443 రూపాయల నగదు వచ్చినదని మిశ్రమ బంగారం మిశ్రమ వెండి ఏమీ రాలేదని తెలిపారు ఇట్టి హుండీ లెక్కింపులో దేవాదాయ ధర్మాదాయ జగిత్యాల డివిజన్ పరిశీలకులు ఆర్ ప్రవీణ్ అసిస్టెంట్ పేడిపల్లి నర్సయ్య ఆలయ అర్చకులు ఉద్దండి శ్రీకాంత్ మాజీ కమిటీ సభ్యులు గుంటుక జ్ఞానేశ్వర్ గాండ్లోజి రాజయ్య అన్నం హరీష్ లలితా సేవా ట్రస్ట్ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

మొక్కజొన్న కొనుగోలు కు సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు...

మెట్ పల్లి ఏప్రిల్ 08 (వుదయం విలేఖరి) మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కజొన్న కొనుగోలుకు ప్రత్యేకంగా సహకరించిన ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ వికలాంగుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు లకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మానాల లింగారెడ్డి సంగు గంగాధర్ పుల్లూరి నవీన్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోద్దీన్ పాషా నాయకులు వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు

పెన్షన్ ప్రధాత నకారా...

టీ పెన్షనర్ల రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్

జగిత్యాల ఏప్రిల్ 8 (వుదయం ప్రతినిధి) సుప్రీం కోర్టు ద్వారా పింఛను పొందడం ఉద్యోగి ప్రాథమిక హక్కుగా పెన్షనర్ల తరపున తీర్పు పొందడానికి కారకుడైన ధర్మ స్వరూప్ నకారా జయంతి వేడుకలు తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు బుధవారం జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన నకారా జన్మదిన వేడుకల సందర్భంగా మార్చి మాసంలో రిటైర్ అయిన ఉద్యోగులు కొమురయ్య ఆంజనేయులు గంగాదర్ తదితరులను సన్మానించారు ఈ కార్యక్రమానికి ము మాట్లాడుతూ పెన్షనర్ల హక్కుల కోసం తమ రాష్ట్ర అధ్యక్షులు గాజుల నర్సయ్య ధ్యక్షులు ఎండి యాకూబ్ ప్రకాష్ రావు కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందం సత్యనారాయణ మెట్ పల్లి అధ్యక్షులు కుందేళ్ల మురళి ధర్మపురి అధ్యక్షులు కండ్లె గంగాదర్ జగిత్యాల యూనిట్ అధ్యక్షులు బి రాజేశ్వర్ మల్యాల అధ్యక్షులు ఎండి యాకూబ్ రెవిన్యూ తదితరులు పాల్గొన్నారు

రోగులకు మెరుగైన

వైద్య సేవలు అందించాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి (రామగుండం)ఏప్రిల్ 08 (వుదయం ప్రతినిధి)

నూతన సదుపాయాలతో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం రామగుండం నగరంలోని గోదావరిఖని జనరల్ ఆసుపత్రిలో రూ. 23 కోట్ల 75 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన క్రిటికల్ కేర్ భవనాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్‌తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఆధునిక వైద్య సదుపాయాలతో నిర్మించిన ఈ క్రిటికల్ కేర్ భవనం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో రోగులకు మెరుగైన చికిత్స అందించగలమని తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలను అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ భవనం ద్వారా ప్రాంతీయ ప్రజలకు విశేష ప్రయోజనం కలుగుతుందని తెలిపారు.నూతనంగా ఏర్పాటు చేసిన ఈ క్రిటికల్ కేర్ సెంటర్, అందుబాటులోకి వచ్చిన సదుపాయాలు గోదావరిఖని జనరల్ ఆసుపత్రి సిబ్బందిపై మరింత బాధ్యతను పెంచుతున్నాయని పేర్కొన్నారు. ఈ అంచనాలకు అనుగుణంగా సిబ్బంది పని చేసి రోగులకు మెరుగైన సేవలు అందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, ప్రస్తుతం ఈ క్రిటికల్ కేర్ భవనం ప్రారంభంతో ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. గతంలో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చిన్న ఆసుపత్రి మాత్రమే ఉండేదని, అది అప్పటి ముఖ్యమంత్రి డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాలంలో ప్రారంభించబడిందని గుర్తుచేశారు. సింగరేణి, జెన్‌కో, ఎన్‌టిపిసి వంటి సంస్థలు తమ తమ ఉద్యోగులకు మాత్రమే వైద్య సేవలు అందించేవని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ, కృషితో మెడికల్ కాలేజీకి అవసరమైన సదుపాయాలు కల్పించి ఆసుపత్రిని అభివృద్ధి చేశారని ప్రశంసించారు. గతంలో రోజుకు సుమారు 200 మంది మాత్రమే ఓపి సేవలు పొందేవారని, ప్రస్తుతం అది రోజుకు 1500 మందికి పెరిగిందని తెలిపారు.గోదావరిఖని ఆసుపత్రి పునరుద్ధరణ, బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు, సదరం శిబిరాల నిర్వహణ, అంతర్గత రహదారుల శుభ్రత, ఆసుపత్రి పరిసరాల అభివృద్ధి వంటి చర్యలతో మెరుగైన వాతావరణాన్ని కల్పించినందుకు కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా 350 పడకల సామర్థ్యంతో మరో ఆసుపత్రి నిర్మాణంలో ఉందని, మొత్తం పడకల సామర్థ్యం 650కి పెరుగుతుందని పేర్కొన్నారు. రామగుండాన్ని ఆరోగ్య కేంద్రంగా అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు.ప్రస్తుతం రామగుండం మెడికల్ కాలేజీలో పీజీ కోర్సులు కూడా ప్రారంభమై, సదుపాయాల పెంపుతో ప్రతి సంవత్సరం పీజీ సీట్ల సంఖ్య పెరుగుతోందని అన్నారు.ఈ కార్యక్రమంలో మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ ఎల్లయ్య, డాక్టర్లు హిమబిందు, దయాళ్ సింగ్, అరుణ, సంబంధిత అధికారులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక చర్యలు

ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల,వుదయం ప్రతినిధి

మహిళల ఆరోగ్య సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఏప్రిల్ 6 నుంచి 11 వరకు నిర్వహిస్తున్న ఆరోగ్య అవగాహన వారోత్సవాల సందర్భంగా బుధవారం సురక్షిత మాతృత్వ దినోత్సవం కార్యక్రమం, జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడీలకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం నిర్వహించగా, ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. జిల్లాలోని 552 మంది అంగన్వాడీ కేంద్రాల బాధ్యులకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేశారు. జిల్లా సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ... గర్భిణీలు, పాలిచ్చే తల్లులు, చిన్నపిల్లలకు మెరుగైన సేవలు అందుతున్నాయని పేర్కొన్నారు. ప్రసవానంతర తల్లులకు కూడా ఆరు నెలలపాటు పోషకాహారం అందిస్తున్నామని తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా 99 రోజుల కార్యాచరణ వివిధ శాఖలకు అప్పగించారని దీనిలో భాగంగా ఇప్పటివరకు అమలవుతున్న ప్రభుత్వ పథకాల వివరాలు ప్రజలకు తెలియజేయడం, అలాగే భవిష్యత్తులో చేపట్టాల్సిన పనులపై ఒక నివేదిక సిద్ధం చేయడం జరుగుతుందని వివరించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు రాష్ట్రంలో విజయవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. జిల్లాలోని అన్ని గ్రామాలు రెండు మున్సిపాలిటీల పరిధిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు పగడ్బందీగా అమలు చేస్తున్నారని స్పష్టం చేశారు. స్కానింగ్ కేంద్రాల్లో లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని ఎవరైనా అటువంటి చర్యలు పాల్పడితే కఠిన చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందని హెచ్చరించారు.గర్భిణులు బాలింతలు తమ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల సేవలు సద్వినియోగం చేసుకోవాలని, పోషకాహారం తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్యం అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని వెల్లడించారు ఇందులో భాగంగా త్వరలో అధునాతన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయని వివరించారు. అన్ని హాస్టళ్లలో మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నామని, డైట్ చార్జీలు 40 శాతం పెంచామని, కాస్మాటిక్ ఛార్జీలు 200 శాతం పెంచామని తెలిపారు. అంగన్వాడీలకు ప్రతి ఇంటితో అనుబంధం ఉంటుందని స్పష్టం చేశారు. అంగన్వాడి కేంద్రాలకు నూతన భవనాలు వివోపీ భవనాలు జిల్లాలో నిర్మిస్తున్నామని తెలిపారు.మహిళల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుందని పేర్కొన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కింద వివిధ పథకాలు అమలు చేస్తుందని వివరించారు.మహిళలకు ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకులు, స్వయం ఉపాధి యూనిట్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు పదివేల కోట్ల రూపాయల విలువైన ఉచిత బస్సు ప్రయాణాలు చేశారని గుర్తుచేశారు. 60 ఏళ్ల వయసు దాటిన మహిళలందరికీ మహిళా సంఘాల్లో సభ్యత్వం కల్పిస్తుందని వివరించారు. అలాగే మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేశామని గుర్తు చేశారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతులకు రుణమాఫీ, నూతన రేషన్ కార్డులు మంజూరు చేశామని, నూతన కుటుంబ సభ్యుల వివరాలు రేషన్ కార్డులో నమోదు చేస్తున్నామని తెలిపారు. సన్న బియ్యం పథకానికి రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ప్రతి ఏడాది 14,650 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని వెల్లడించారు.ఇందిరమ్మ ఇళ్లు పేద సొంతింటి కల నిజం చేయడమే కాకుండా వివిధ వృత్తుల వారికి ఎందరికో ఉపాధిని కల్పిస్తుందని పేర్కొన్నారు. త్వరలో నూతన పెన్షన్ లు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనుందని చెప్పారు. కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. 99 రోజుల కార్యాచరణలో భాగంగా వివిధ శాఖలకు రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ నిర్ణయించిందని తెలిపారు. ఇందులో భాగంగా వైద్యారోగ్య శాఖ ఆరోగ్య వారోత్సవాలు నిర్వహిస్తుందని వివరించారు. గర్భిణుల వివరాలు ఆసుపత్రుల్లో నమోదు కావాలని వారికి ఆరోగ్య పరీక్షలు తప్పనిసరిగా చేయించాలని సూచించారు. అంగన్వాడీలు ఆశా కార్యకర్తలు సమస్వయంతో పోషకాహారం పక్కాగా పంపిణీ చేయాలని సూచించారు. పోషకాహారం పై మహిళలకు, గర్భిణులకు, ఆయాలు, ఆశా కార్యకర్తలు తప్పనిసరిగా పోషకాహారం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం ద్వారా అందిస్తున్న మందులను మహిళలు సద్వినియోగం చేసుకునేలా చూడాలని ఆదేశించారు. పిల్లలకు బాలింతలు తల్లిపాలు ఇచ్చేలా అవగాహన కల్పించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న స్మార్ట్ ఫోన్లో అంగన్వాడి కేంద్రాల వివరాలు తప్పని సరిగా నమోదు చేయాలని ఆదేశించారు. లింగ నిర్ధారణ చేసే ఆసుపత్రిలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, సిరిసిల్ల మార్కెట్ కమిటీ వైర్ పర్సన్ స్వరూపా రెడ్డి,వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా వైద్యాధికారి రజిత, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, డిప్యూటీ డీఎం హెచ్ ఓ నాగేంద్రబాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మానేరు రివర్ ఫ్రంట్ పనుల ప్రగతి పై సమీక్ష

కరీంనగర్ (వుదయం ప్రతినిధి)

కరీంనగర్ నగరానికి మరింత అందం చేకూర్చే మానేరు రివర్ ఫ్రంట్ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులకు ఆదేశించారు. మిగిలిన పెండింగ్ పనులను, బ్యాలెన్స్ వర్క్స్ త్వరితగతిన పూర్తి చేసి, ప్రాజెక్టును ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.బుధవారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఇరిగేషన్, టూరిజం, రెవెన్యూ శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో మానేరు రివర్ ఫ్రంట్ పనుల పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. ఇప్పటివరకు పూర్తైన పనులు, ఇంకా మిగిలిన పనుల స్థితి, అవసరమైన బడ్జెట్, భూ సేకరణ పురోగతి వంటి అంశాలపై అధికారులతో విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ, భూ సేకరణ ప్రక్రియను త్వరగా పూర్తి చేసి, మిగిలిన పనులను బడ్జెట్ ప్రకారం చేపట్టాలని స్పష్టం చేశారు. బ్యూటిఫికేషన్ వర్క్స్, రైలింగ్, గార్డెనింగ్ వంటి అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మానేరు రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్ ద్వారా కరీంనగర్ నగరానికి కొత్త శోభ చేకూరేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇరిగేషన్, టూరిజం కార్పొరేషన్, రెవెన్యూ శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి, ఎలాంటి ఆటంకాలు లేకుండా పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా బైపాస్ రోడ్డు నుంచి మానేరు రివర్ ఫ్రంట్ వరకు రోడ్డు కనెక్టివిటీ పనులను ప్రాధాన్యంగా తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ లక్ష్మీకిరణ్, ఆర్డీవో మహేశ్వర్, ఇరిగేషన్ ఈఈ సదయ్య, డీఈలు, తహసీల్దార్లు శ్రీనివాస్ రెడ్డి, నరేందర్, టూరిజం కార్పొరేషన్ ఏఈ జీవన్ రెడ్డి పలువురు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి అవార్డులు సాధించిన

వైద్య బృందానికి అభినందనలు

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి, (వుదయం ప్రతినిధి)

ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన వైద్య విధాన పరిషత్ అవార్డుల్లో భాగంగా రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి నాలుగు అవార్డులు సాధించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష జిల్లా ఆసుపత్రి వైద్య బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు.ఈ అవార్డుల్లో భాగంగా సూపరింటెండెంట్, సివిల్ సర్జన్ (అనస్థీషియా విభాగం) డాక్టర్ కే. శ్రీధర్ గారు ప్రథమ అవార్డు అందుకున్నారు. అలాగే 3 వేల కుపైగా ఆరోగ్యశ్రీ కేసులు నిర్వహించి రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచి నందుకు రెండవ అవార్డు లభించింది. తెలంగాణ డయాగ్నస్టిక్ సేవల్లో రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానాన్ని సాధించినందుకు మూడవ అవార్డు అందుకోగా, రేడియాలజీ విభాగం తరపున డాక్టర్ సంధ్యారాణి గారు నాలుగో అవార్డును అందుకున్నారు.సందర్భంగా వైద్య బృందం తమకు లభించిన అవార్డులను జిల్లా కలెక్టర్ గారికి చూపించారు.అనంతరం జిల్లా కలెక్టర్ తన చాంబర్‌లో సూపరింటెండెంట్‌ను, వైద్యులను, పారామెడికల్ సిబ్బందిని, సపోర్టింగ్ సానిటేషన్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందడం గర్వకారణమని తెలిపారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో కూడా నాణ్యమైన వైద్య సేవలను అందిస్తూ మరిన్ని విజయాలు సాధించాలని వైద్య సిబ్బందిని ప్రోత్సహించారు. ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న ఉచిత, నాణ్యమైన వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

మల్కాపూర్ లో భూమి కబ్జా విషయంలో కేసు నమోదు

కరీంనగర్ ఏప్రిల్ 8(వుదయం ప్రతినిధి)

కొత్తపల్లి మండలం చింతకుంట పరిధిలోని సర్వే నంబర్ 106 /ఏ లో గల భూమిని తప్పుడు పత్రాలతో కబ్జా చేయాలని ప్రయత్నం చేస్తున్నారని పి. దేవి దాస్ రావు ఇచ్చిన ఫిర్యాదు మేరకుకొత్తపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. చింతకుంట శివారులోని మల్కాపూర్ రోడ్డు పక్కన కలిగిన తన వ్యవసాయ భూమిలో గుర్తుతెలియని వ్యక్తులు బ్లేడు ట్రాక్టర్ తో భూమిని చదును చేసే ప్రయత్నం చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. గతంలో తమ భూమిపై తప్పుడు పత్రాలు సృష్టించిన కొంతమంది వ్యక్తులే మళ్లీ తన వ్యవసాయ భూమిని కబ్జా చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని , ఈ విషయంలో తగిన న్యాయం చేయాలని ఫిర్యాదు దారుడు దేవిదాస్ రావు పోలీసులను కోరారు.

ప్రజా పాలన – ప్రజా ప్రణాళికలో

ఆరోగ్య వారోత్సవాలు

పెద్దపల్లి వుదయం ప్రతినిధి

ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ, మాతృ సంరక్షణ ప్రతి కుటుంబం మరియు సమాజానికి అత్యంత ముఖ్యమని తెలిపారు. గర్భిణీ స్త్రీలు గర్భధారణ సమయంలో కనీసం నాలుగు సార్లు వైద్య పరీక్షలు చేయించుకోవాలని, అవసరమైన టీకాలు సమయానికి తీసుకోవాలని సూచించారు. సక్రమమైన పోషకాహారం తీసుకోవడం ద్వారా తల్లి మరియు శిశువు ఆరోగ్యం మెరుగుపడుతుందని అన్నారు.అలాగే, గర్భిణీలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవం చేయించుకోవడం సురక్షితమని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే వైద్య సిబ్బందిని సంప్రదించాలని తెలియజేశారు. రక్తహీనత (అనీమియా) నివారణకు ఐరన్ మరియు ఫోలిక్ యాసిడ్ మాత్రలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ప్రతి గర్భిణీ స్త్రీ తన ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి, ఆరోగ్య సిబ్బంది సూచనలు పాటించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ బి శ్రీరాములు, ప్రోగ్రాం అధికారి డాక్టర్ వి వాణిశ్రీ, స్థానిక ఆసుపత్రి ఆర్ఎంవో డాక్టర్ విజయ్, చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ టి రవీందర్, గైనకాలజీ డాక్టర్లు, నర్సింగ్ సూపరింటెండెంట్ జమున, నర్సులు మరియు గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

యువతలో స్కిల్స్ పెంచేందుకు ప్రణాళికలు రూపొందించండి

కరీంనగర్ (వుదయం ప్రతినిధి)

జిల్లాలోని పరిశ్రమలు, ఆసుపత్రులు తదితర సేవా రంగ సంస్థల్లో యువతకు శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు.బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఉపాధి కల్పన శాఖ ఆధ్వర్యంలో వివిధ ప్రైవేట్ పరిశ్రమలు, కంపెనీల ప్రతినిధులు, ఫ్యూచర్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ డైరెక్టర్ రుచి గుప్తా తో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. మార్కెట్లో డిమాండ్ ఉన్న ఉద్యోగాల కోసం అవసరమైన స్కిల్స్ యువత పెంచుకునేలా చూడాలన్నారు. తమ పరిశ్రమలు, కంపెనీల్లో పనిచేసేందుకు అవసర మైన స్కిల్స్ కల్గిన అభ్యర్థుల కోసం జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారిని సంప్రదించాలని.. ప్రైవేటు పరిశ్రమల ప్రతినిధులకు సూచించారు.నైపుణ్యాలు పెంపొందించే ఐటిఐ, ఇతర ప్రభుత్వ కార్యక్రమాలను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకొనేలా చూడాలన్నారు. స్కిల్ అప్ గ్రేడ్ , స్కిల్ డెవలప్మెంట్ గురించి అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. స్థానిక యువతలో స్కిల్స్ పెంచి ఉద్యోగాలు సాధించేలా ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా ఉపాధి కల్పన శాఖ జాయింట్ డైరెక్టర్ రేఖా రాణి, డిప్యూటీ డైరెక్టర్ రమేష్ బాబు, ఉపాధి కల్పన శాఖ వరంగల్ రీజినల్ ఆఫీసర్ రవీందర్, జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి తిరుపతిరావు, మెప్మా పీడీ స్వరూప రాణి, పరిశ్రమల శాఖ జిఎం సాల్మన్ రాజ్ , వివిధ శాఖల అధికారులు, టాటా, ఆదర్శ, వరుణ్ మోటార్స్, అపోలో, కరీంనగర్ డెయిరీ , రైస్ మిల్, గ్రానైట్ అసోసియేషన్ ప్రతినిధులు, మలబార్ గోల్డ్ కరీంనగర్ శాఖప్రతినిధులు పాల్గొన్నారు.

జనగణన పకడ్బందీగా నిర్వహించాలి

జగిత్యాల వుదయం ప్రతినిధి)

జనగణన కార్యక్రమాన్ని ప్రణాళిక బద్ధంగా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తెలిపారు బుధవారం జనగణన 2027 కార్యక్రమం నిర్వహణలో భాగంగా తొలిదశలో నిర్వహించనున్న హౌస్ లిస్టింగ్ హౌసింగ్ సెన్సెస్ సంబంధించి సంబంధిత అధికారులకు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమం నిర్వహించారు అనంతరం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ జనగణన తొలి దశ లో నిర్వహించాల్సిన హౌస్ లిస్టింగ్ కార్యక్రమం పై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో చెప్పిన అంశాలు ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గతంలో పలు మార్లు సామాజిక, ఆర్థిక సర్వే నిర్వహించామని ఇందులో సమాచారం అందించడం ఐచ్చికమని జనగణన కార్యక్రమంలో ప్రతి ఒక్కరు తప్పనిసరిగా సమాచారం ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత ఏహో హకీమ్ మండలాల తహసీల్దార్ లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు

చిన్నారుల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యం

కరీంనగర్ కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ (వుదయం ప్రతినిధి)

కరీంనగర్ మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని మరింత మహత్తరంగా తీర్చిదిద్దాలని ఇందుకు వైద్యాధికారులు వైద్య నిపుణులు సిబ్బంది కష్టపడి పని చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సూచించారు. కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా చిన్నారులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని పేర్కొన్నారు. 99 రోజుల యాక్షన్ ప్లాన్ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో బుధవారం నిర్వహించిన సేఫ్ మదర్స్ డే కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాతా శిశు కేంద్రంలో అన్ని విభాగాలను సందర్శించారు. గైనకాలజిస్టులు పిల్లల వైద్య నిపుణులు రేడియాలజిస్టులతో చిన్నారులకు అందిస్తున్న వైద్య సేవలపై సమీక్ష నిర్వహించారు. చిన్నారుల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా వైద్యులు పనిచేయాలని సూచించారు.అదనంగా ఏమైనా అవసరాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. మెటర్నిటీ వార్డులు స్పెషల్ న్యూ బోర్న్ కేర్ యూనిట్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా పిల్లలకు అందిస్తున్న పోషకాహారానికి సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోషకాహార లోపంతో బాధపడుతున్న చిన్నారులకు సమయానికి పోషకాహారం అందించాలని ఆదేశించారు. పోషకాహారానికి సంబంధించి ఎప్పటికప్పుడు ఇండెంటు సరిచూసుకోవాలన్నారు. సమయానికి చిన్నారులకు ఆహారం అందించాలని, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు.అదేవిధంగా డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ డిఈఐసి ను జిల్లా కలెక్టర్ పర్యవేక్షించారు.ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులు.. వివిధ వ్యాధులతో చికిత్స పొందుతున్నవారు.. శారీరకంగా మానసికంగా ఎదుగుదల తక్కువ ఉన్నవారు పుట్టుకతో వచ్చిన సమస్యలతో బాధపడుతున్న చిన్నారులకుఅత్యుత్తమ వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ వైద్య బృందానికి సూచించారు. వారికి అన్ని విధాలుగా వైద్య సేవలు అందించాలని ప్రైవేట్ ఆస్పత్రిలకు దీటుగా ఏమైనా వైద్య పరికరాలు అవసరం ఉంటే మంజూరు చేయించేందుకు కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. చిన్నారుల సంపూర్ణ ఆరోగ్య పరిరక్షనే ధ్యేయంగా విధులు నిర్వర్తించాలని చెప్పారు. చిన్నారులకు ఏ లోటు రాకుండా చూడాల్సిన బాధ్యత వైద్యులపై ఉందన్నారు. ఏ ఇబ్బంది వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. మొత్తానికి కరీంనగర్ మాత శిశు ఆరోగ్య కేంద్రం అంటే చిన్నారుల వైద్య సంరక్షణ విషయంలో మంచి గుర్తింపు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు.ఇందుకు మాతా శిశు ఆరోగ్య కేంద్రం వైద్య నిపుణులు అందరూ కష్టపడి పని చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. చిన్నారుల వైద్య సంరక్షణ చర్యలకు సంబంధించి సౌకర్యాలు.. సదుపాయాలు ఇతరత్రా అధునాతన పరికరాలు అందించే విషయంలో ఏ సహాయం కావాలన్నా అందిస్తామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. మొత్తానికి చిన్నారుల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా వైద్య బృందం కృషి చేయాలని సూచించారు. చిన్నారులు వారి తల్లిదండ్రులతోనూ వైద్య సేవల విషయంలో కలెక్టర్ వివరాలు తెలుసుకున్నారు. డిఎం అండ్ హెచ్ ఓ వెంకటరమణ, డిసిహెచ్ఎస్ కృష్ణ ప్రసాద్, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ జి వీరారెడ్డి, ఏఆర్ఎంఓ నవీనా, సుధాకర్, డిప్యూటీ సూపరింటెండెంట్ ఉదయ్ ఆదిత్య గైనకాలజిస్టు పిల్లల వైద్య నిపుణులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డంప్ యార్డ్ సమస్యపై

కలెక్టర్ తో వొడితల ప్రణవ్

కరీంనగర్ ఏప్రిల్ 8(వుదయం ప్రతినిధి)

హుజూరాబాద్ పట్టణ శివారులోని సిర్సపల్లి ప్రాంతంలో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ పై, జీవన ప్రమాణాలకు దూరంగా ఉండాలని,దాన్ని తరలించే విషయంపై జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాతో సుదీర్ఘంగా చర్చించారు హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.ఈ సందర్భంగా కలెక్టరేట్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం డంపింగ్ యార్డు వల్ల కలిగే నష్టాలను,పంటలకు తలెత్తే ఇబ్బందులను,రైతులకు కలిగే నష్టాలను జనావాసాలకు దూరంగా ఉండాలని తెలిపారు.దీనిపై ఇప్పటికే మంత్రులను,మున్సిపల్ శాఖ అధికారులను కలిసి పూర్తి వివరాలు అందజేశామని,దీనిపై మరోసారి అధికారులతో చర్చించాలని కోరారు.

పార్థివ దేహానికి నివాళులు

చిట్యాల, ఏప్రిల్ 08 (వుదయం ప్రతినిధి) :

చిట్యాల మండల కేంద్రానికి చెందిన ఓర్సు చిన్న కొమురయ్య అనారోగ్యం తో మృతిచెందగా వారి స్వగృహంలో మృతదేహానికి భీఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు చిట్యాల గ్రామ నాలుగవ వార్డ్ సభ్యులు తౌటం నవీన్ బుధవారం పూలమాలవేసి నివాళి అర్పించారు అదేక్రమంలో వారి కుటుంబనీకు ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో అయన వెంట మండల నాయకులు మేడిపల్లి శ్రీనివాస్, గుండా సురేష్, రాజు ,మోలుగురి రాకేష్, నేపాలి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత

ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

రాయపర్తి ఏప్రిల్ 08 (వుదయం ప్రతినిధి) :

మండలం మైలారం 'గ్రామానికి చెందిన లేతకుల మహేందర్ రెడ్డి భార్య లేతకుల దేవిఅనారోగ్యంతో హన్మకొండ ఓజాస్ హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా వారి వైద్య ఖర్చుల నిమిత్తం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 11,000 రూపాయలు సహాయం , అనంతరం వారు మురికిరాల గ్రామంలో చేగురి లచ్చమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆ కుటుంబానికి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం ఐదు కేజీల ఆయిల్ క్యాన్ ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపాటిశ్రీనివాసు రెడ్డి అందించారు. ఇందుకు చాలా మంది అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు లేతకుల రంగారెడ్డి మండల పార్టీ అధికారప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల నాయకులు చందు రామ్, సంకినేని ఎల్లస్వామి పాల్గొన్నారు.

ఎస్ఎం 2 పరీక్ష కేంద్రాలను పరిశీలించిన డిబిఈసి కృష్ణమూర్తి

రాయపర్తి ఏప్రిల్ 08 (వుదయం ప్రతినిధి) :

ఈ విద్యా సంవత్సరం 202526 నిర్వహించబడుతున్న తీర్మాలయ పల్లి, కొండూరు, కస్తూరిబాయ్ గాంధీ పాఠశాల, జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో సమేటివ్ అసెస్మెంట్ 2, 1 తరగతి నుండి తొమ్మిదవ తరగతి పరీక్షల కేంద్రాలను జిల్లా ఉమ్మడి పరీక్షల కార్యదర్శి గారే కృష్ణమూర్తి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పాఠశాల విద్యార్థిని విద్యార్థులు అందరూ పరీక్షలు హాజరై పరీక్షలు రాయాలని కోరారు. ప్రభుత్వం ఇచ్చిన టువంటి షెడ్యూల్ కనుగుణంగా బాధ్యతయుతంగా నిర్వహించాలని ప్రధానోపాధ్యాయులకు ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ బుర్రకవిత ప్రధానోపాధ్యాయురాలు సంధ్యారాణి, కే పద్మాలత, నరసింహులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైద్యాధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్

వర్ధన్నపేట ఏప్రిల్ 08 (వుదయం ప్రతినిధి) :

వర్ధన్నపేట మున్సిపాలిటీ కేంద్రంలోని ఏరియా ఆసుపత్రి నీ ఆకస్మికంగా వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి, స్థానిక శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు తనిఖీ చేసిన చేశారు.

బుధవారం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వైద్య అధికారుల హాజరు పట్టికలను పరిశీలనలో వైద్యులు గైజహారు, ఆసుపత్రి పరిసరాల్లో అపరిశుభ్రత ఉండడంతో సిబ్బంది పై అసహనం,పలుమార్లు కలెక్టర్ తనిఖీలు చేసిన మారని ఆసుపత్రి వైద్యులు సిబ్బంది పై చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్ఓకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య. రాయపర్తి, వుదయం ప్రతినిధి:కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య లభిస్తుందని మండల విద్యాశాఖ అధికారి వెన్నంపల్లి శ్రీనివాస్, సర్పంచ్ గారే సహేంద్రబిక్షపతి అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన బాడిబాట కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను తీర్చిద్దిదిందని అన్నారు.తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని కోరారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని చదివితే ఉజ్వలా భవిష్యత్ ఉంటుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. అనంతరం ఇటీవల గురుకుల పాఠశాలలో సిటు సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులను శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ గారే కృష్ణమూర్తి, రిటైడ్ హెడమాస్టర్ రావుల భాస్కర్ రావు,పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయిలు శర్మ, ఏవిఆర్ చార్యులు,తహేస్తా తఫిమ్, స్వాతి, శ్రీదేవి,మురళి, నరేష్,వివేక్, రాజేంద్రప్రసాద్, తల్లిండ్రులు వెంకన్న, వెంకట్ స్వామి ,మ హేందర్,యాకయ్య,తదితరులు పాల్గొన్నారు.

విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

భూపాలపల్లి ఏప్రిల్ 08 (వుదయం విలేకరి):

ప్రభుత్వం విద్య మరియు వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నట్లు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు.బుధవారం జంగేడు గ్రామంలోని కస్తూరి బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో ప్రహరీ గోడ నిర్మాణం మరియు మౌలిక వసతుల కల్పన కోసం రూ.38 లక్షల వ్యయంతో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యా రంగాన్ని బలోపేతం చేయడానికి అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతోందని పేర్కొన్నారు. భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలోని జంగేడు, ఘనపూర్, రేగొండ, టేకుమట్ల మండలాలలో ఉన్న కస్తూరిబా గాంధీ గురుకులాల అభివృద్ధికి రూ.2 కోట్ల 38 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు.ఈ నిధులతో గురుకులాల్లో ప్రహరీ గోడల నిర్మాణం, లైటింగ్ సదుపాయాల ఏర్పాటు, గ్రౌండ్ లెవలింగ్, వాటర్ ప్లాంట్ల ఏర్పాటు, మరమ్మతులు తదితర పనులు చేపడుతున్నట్లు వివరించారు. ఈ పనులన్నీ వేసవి సెలవుల్లో పూర్తిచేసి పున ప్రారంభం నాటికి పాఠశాలలు మరింత సదుపాయాలతో విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు.వచ్చే విద్యా సంవత్సరానికి జూన్ 12 నాటికి విద్యార్థులకు యూనిఫామ్‌లు, షూస్, పుస్తకాలు అందజేస్తామని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణం ద్వారా ప్రభుత్వ విద్యను మరింత బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. 14-15 సంవత్సరాల బాలికలకు గర్భాశయ క్యాన్సర్ నివారణ కోసం హెచ్‌పీవీ టీకాలు అందిస్తున్నట్లు స్పష్టం చేశారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు అన్ని సదుపాయాలు కల్పిస్తూ మెనూ ప్రకారం ప్రతిరోజూ నాణ్యమైన భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యూనిఫామ్‌లు, పుస్తకాలు, షూస్ అందజేయనున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, కస్తూరిబా పాఠశాల ప్రత్యేక అధికారి,కౌన్సిలర్లు,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వివాహాది శుభ కార్యక్రమాలకు హాజరైన మాజీ శాసనసభ్యులు శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి

చెన్నారావుపేట ఏప్రిల్. 8. (వుదయం న్యూస్ ప్రతినిధి):

చెన్నారావుపేట మండలంలోని వాయిల్ తండ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు జరుపుల నవీన్ అనిల్ , గార్ల చెల్లి అలివేలు మంగమ్మ రాజు నాయక్ గార్ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట గౌరవ మాజీ శాసనసభ్యులు శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి 2)

పుల్లయ్యపోడుతండ గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ అజ్మీర బాలాజీ రజిత గార్ల ప్రథమ పుత్రిక అక్షిత మధు గార్ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బాల్నే వెంకన్న మండల ఎన్నికల కన్వీనర్ జక్కా అశోక్ యాదవ్ మాజీ సొసైటీ చైర్మన్ మురహరి రవి. మాజీ సర్పంచ్ బోడ సొమ్ము నాయక్.మండల యూత్ అధ్యక్షులు మంచోజు మనోజ్ మాజీ ఉపసర్పంచ్ కందికొండ విజయ్. మండల నాయకులు బానోతు లక్ష్మణ్ నాయక్. మండల సోషల్ మీడియా ఇంచార్జ్ బోడ మురళి నాయక్.భూక్య శ్రీనివాస్. గ్రామ పార్టీ అధ్యక్షులు అజ్మీర బిక్షపతి.వార్డ్ మెంబర్ హలవత్ రాజు. బానోతు దేవా.కొర్ర వాలు.బాలు హలవత్ రవి. అజ్మీర కోటేష్. భూక్య కిషన్ గుగులోతు రవీందర్.అఖిల్ కార్యకర్తలు. పార్టీ నాయకులు. గ్రామ నాయకులు. యూత్ నాయకులు. తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలతోనే చిన్నారుల సమగ్ర వికాసం జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్

హనుమకొండ, ఏప్రిల్ 08 (వుదయం ప్రతినిధి) :

అంగన్‌వాడీ కేంద్రాలు కేవలం పోషకాహార కేంద్రాలుగా మాత్రమే కాకుండా, చిన్నారుల సమగ్రాభివృద్ధికి తోడ్పడే వేదికలుగా మారాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని జీ7 హాలులో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సీడీపీవోలు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లకు 'ఆటల ప్రాముఖ్యత ప్రవర్తనా మార్పు కమ్యూనికేషన్'పై నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కీలక ఆదేశాలు జారీ చేశారు: అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్ణీత షెడ్యూల్ ప్రకారం కరికులం బోధన సాగాలి.సూపర్‌వైజర్లు క్రమం తప్పకుండా కేంద్రాలను సందర్శించి, క్షేత్రస్థాయిలో అందుతున్న సేవలను పర్యవేక్షించాలి.పోషకాహారంపై శ్రద్ధ, అల్పాహారం, భోజనంతో పాటు లోప పోషణ ఉన్న చిన్నారులను గుర్తించి, వారిని ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి.

శిక్షణలోని ముఖ్యాంశాలు:

ఇండియా 'నర్చరింగ్ నైబర్‌హుడ్స్ 2.0' సహకారంతో జరిగిన ఈ శిక్షణలో పలు అంశాలపై అవగాహన కల్పించారు.ఆటల ద్వారా విద్య జాతీయ పాఠ్యప్రణాళికా చట్రం ప్రకారం.. స్వేచ్ఛా ఆటలు, క్రమబద్ధమైన ఆటలు), పర్యవేక్షణ ఆటల ప్రాముఖ్యతను వివరించారు.తక్కువ ఖర్చుతో కృత్యాలు: స్థానికంగా దొరికే వస్తువులతో 10 రకాల అవుట్‌డోర్ కృత్యాలను ఎలా నిర్వహించవచ్చో ప్రయోగాత్మకంగా చూపారు. తల్లిదండ్రుల భాగస్వామ్యం: పిల్లల పెంపకంలో తల్లులతో పాటు తండ్రులను కూడా భాగస్వాములను చేయాలని, ఇందుకు దే వంటి వేదికలను ఉపయోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి విశ్వజ, సంస్థ ప్రతినిధులు, సీడీపీవోలు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

ఘనంగా సురక్షిత మాతృత్వ దినోత్సవం

ప్రసూతి ఆసుపత్రిలో అవగాహన ర్యాలీ

హనుమకొండ టౌన్, ఏప్రిల్ 08 (వుదయం ప్రతినిధి) :

ప్రతి గర్భిణీ స్త్రీకి మెరుగైన వైద్య సేవలు అందించి, మాతృ మరణాల నివారణే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని జిల్లా ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ అప్పయ్య పేర్కొన్నారు. బుధవారం 'సురక్షిత మాతృత్వ దినోత్సవం' సందర్భంగా స్థానిక ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన అవగాహన ర్యాలీని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి తో కలిసి ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గర్భిణీలు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన శిశువులకు జన్మనివ్వవచ్చని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో కాన్పుల కోసం అన్ని రకాల అత్యాధునిక వసతులు కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య రంగ ప్రముఖులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.ఆర్.ఎం.ఓ డాక్టర్ మంజుల ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రుబీనా,డెమో అశోక్ రెడ్డి,హెచ్.ఈ.ఈ.ఓ చంద్రశేఖర్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, నర్సింగ్ విద్యార్థినులు."తల్లి ఆరోగ్యం ఇంటికి భాగ్యం. సురక్షితమైన ప్రసవం ప్రతి మహిళా హక్కు. దీనిపై గ్రామీణ స్థాయి వరకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది." వైద్య ఆరోగ్య శాఖ ప్రతినిధులుప్లకార్డులు ప్రదర్శిస్తూ, నినాదాలు చేస్తూ సాగిన ఈ ర్యాలీ ద్వారా ప్రజలకు సురక్షిత మాతృత్వంపై అవగాహన కల్పించారు.

సీహెచ్‌సీ ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వర్ధన్నపేట, ఏప్రిల్ 8 (వుదయం ప్రతినిధి) :

ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా వర్ధన్నపేట సీహెచ్‌సీ తనిఖీప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా వర్ధన్నపేట సీహెచ్‌సీ (సీ ఎచ్ సీ) ఏరియా ఆసుపత్రిని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు (రిటైర్డ్ ఐపీఎస్), జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద కలిసి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు ఇన్‌పేషెంట్స్‌తో మాట్లాడి, వారికి అందుతున్న వైద్య సేవలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. వైద్యులు సమయపాలన పాటించడం తప్పనిసరి అని, ప్రభుత్వ ఆసుపత్రులు ప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా సేవలు అందించాలని సూచించారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ, ఆసుపత్రిలో బయోమెట్రిక్ హాజరు సక్రమంగా అమలు కాకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. బాధ్యులైన అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, విధుల్లో నిర్లక్ష్యం వహించిన పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్యం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ 6 నుండి 12 వరకు నిర్వహిస్తున్న ప్రత్యేక శుభ్రత మరియు ఆరోగ్య పరిరక్షణ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుతూ, పనికిరాని మరియు చెడిపోయిన వస్తువులను కండెమ్నేషన్ ప్రక్రియ ద్వారా తొలగించి, సంబంధిత నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. రోగులకు సమయానికి చికిత్స అందేలా చూడడం, ఔషధాల లభ్యత, సిబ్బంది హాజరు, ఆసుపత్రి పరిశుభ్రత వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ రాంరెడ్డి, జీఎం ఇండస్ట్రీస్ నరసింహమూర్తి, డీఎం అండ్ హెచ్ఓ సాంబశివరావు, డీసీహెచ్ఎస్ డాక్టర్ కే. రమణమూర్తి, సీహెచ్‌సీ సూపరింటెండెంట్ నరసింహస్వామి, వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉగాది డైరీ ఆవిష్కరణ

వరంగల్, ఏప్రిల్ 08 (వుదయం జిల్లా ప్రతినిధి) :

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే (ఐజేయు) వరంగల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన 'ఉగాది డైరీ2026'ను వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద బుధవారం తన ఛాంబర్‌లో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జర్నలిస్టుల సంక్షేమం కోసం యూనియన్ చేస్తున్న కృషిని అభినందించారు. సమాజ హితం కోసం వార్తలు సేకరించే విలేకరులకు ఈ డైరీ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆమె పేర్కొన్నారు.ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో యూనియన్ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ డిపిఆర్ఓ ఆయుబ్ అలీ, శ్రీరామ్ రామచందర్ (జిల్లా అధ్యక్షులు) మట్ట దుర్గాప్రసాద్ (ప్రధాన కార్యదర్శి) కోదాటి గోపాలకృష్ణ (కోశాధికారి), కందుల శ్రీధర్ (వరంగల్ జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు)జన్నుస్వామి, కూర్మ వెంకటేశ్వర్లు, మహాదేవుని జగదీష్ (జిల్లా ఉపాధ్యక్షులు)సహాయ కార్యదర్శులు బొమ్మగానిసతీష్, చింతనూర్ రాజు, బాదావత్ బాలాజీతో పాటు కార్యవర్గ సభ్యులు ఎండి బాబర్, ఎండి అబ్దుల్ అక్రం, ఎండి హుస్సేన్ పాషా, పల్లెల్ల సోమేశ్వరరావు, కంచర్ల కుమార్, కందుల శ్రీనివాస్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా సహాయ కార్యదర్శి సిద్దోజు నితీష్ కుమార్ పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ ప్రారంభం

- ఇతర రాష్ట్రాల ధాన్యం రాకుండా కట్టుదిట్టమైన చర్యలు

- ప్రారంభించిన అదనపు కలెక్టర్ మహేందర్ జి

వాజేడు/ములుగు, ఏప్రిల్ 08 (వుదయం ప్రతినిధి) :

యాసంగి (రబీ) 202526 సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో ఇతర రాష్ట్రాల నుండి అక్రమంగా ధాన్యం జిల్లాలోకి రాకుండా నిరోధించేందుకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ములుగు జిల్లా వాజేడు మండలం చెరుకూరు గ్రామం వద్ద ఏర్పాటు చేసిన అంతర్రాష్ట్ర సరిహద్దు తనిఖీ కేంద్రాన్ని గౌరవ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సిహెచ్. మహేందర్ జి బుధవారం రోజున ప్రారంభించారు.అక్రమ రవాణాపై నిఘా:పక్క రాష్ట్రాలైన ఛత్తీస్‌గఢ్ (బీజాపూర్, సుకుమా) నుండి వరి ధాన్యం ములుగు జిల్లాలోకి రాకుండా ఈ చెక్ పోస్ట్ వద్ద నిరంతరం తనిఖీలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా అధికారులు వెల్లడించారు. జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీ సయ్యద్ షా ఫైసల్ హుస్సైని మాట్లాడుతూ.. స్థానిక రైతులకు ఇబ్బంది కలగకుండా, ఇతర రాష్ట్రాల ధాన్యం ఇక్కడి మార్కెట్లోకి రాకుండా నిఘా ఉంచినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీమతి ఎస్. కృష్ణవేణి, వాజేడు తాసిల్దార్ శ్రీనివాస్, పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తాసిల్దార్ విజయ్ కుమార్, వాజేడు డిప్యూటీ తాసిల్దార్ రాంసింగ్, రెవెన్యూ, వ్యవసాయ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే దొంతి సమక్షంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి.

ఖానాపురం, ఏప్రిల్ 8 (వుదయం ప్రతినిధి):

మండల కేంద్రంలోని సబ్ మార్కెట్ యార్డ్ ఆవరణలో సొసైటీ ఆధ్వర్యంలో మార్కుఫెడ్ ద్వారా మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చేతుల మీదుగా శుక్రవారం ఉదయం కొనుగోలు కేంద్రంను ప్రారంభిస్తున్నట్లు నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు తెలిపారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాట్లాడుతూ మొక్కజొన్న రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం రైతులకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు నియోజకవర్గఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో మొక్కజొన్నల కొనుగోలు కేంద్రం మంజూరైనట్టు తెలుపుతూ, ఇట్టి కార్యక్రమానికి సంబంధిత శాఖల అధికారులు మండలంలోని 21 గ్రామ పంచాయతీల పరిధిలోని సర్పంచులు అన్నిపార్టీ బాధ్యులు రైతులు సకాలంలో కొనుగోలు కేంద్రం వద్దకు హాజరు కావాలని కోరారు.

విద్యకు ప్రాధాన్యతనిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

వుదయం ,టేకుమట్ల:

విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. విద్యకు ప్రాధాన్యతనిస్తూ విద్యార్థుల భవిష్యత్తు బలోపేతానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు.

ఈ సందర్భంగా టేకుమట్ల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో రూ.88 లక్షల 55 వేల వ్యయంతో మౌలిక వసతుల అభివృద్ధి పనులకు నిధులు కేటాయించి ప్రారంభోత్సవం నిర్వహించారు. విద్యార్థినుల కోసం మెరుగైన సదుపాయాలు కల్పించడం ద్వారా వారి విద్యా ప్రమాణాలు పెరుగుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వం చేపడుతున్న విద్యా సంక్షేమ కార్యక్రమాలు ప్రతి విద్యార్థికి అందేలా చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

మంచినీటి సమస్య లేకుండా చేయడమే సర్పంచ్ పాలకవర్గం లక్ష్యం

ఖానాపురం, ఏప్రిల్ 8 (వుదయం ప్రతినిధి):

మండలంలోని మంగళవారిపేట గ్రామ పరిధిలోని ప్రజలకు మంచినీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు ముందస్తుగా చర్యలు తీసుకోవడమే సర్పంచ్ పాలకవర్గం లక్ష్యమని గ్రామ సర్పంచ్ గొంది సుజాతనాగేష్ నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ భాషబోయిన రాజు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని మంచినీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలుపుతూ, గ్రామంలోనీ 3 వ వార్డులో నీటి సమస్య ఉందని గ్రహించి వెంటనే గ్రామపంచాయతీ నిధుల ద్వారా పైప్ లైన్ వేసి మూడవ వార్డు పరిధిలోని ప్రజలకు మంచినీటి సమస్య లేకుండా చేస్తున్నట్లు వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గొంది నరసయ్య, లావుడియా నిర్మలఅశోక్, తాళ్లపల్లి కవితాకమలాకర్ గ్రామస్తులు,గొంది కిరణ్, నాగినబోయిన రమేష్, మక్క వెంకన్న సిబ్బంది పాల్గొన్నారు.

హెచ్ ఎల్ బి మ్యాపింగ్ త్వరితంగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

హనుమకొండ, ఏప్రిల్ 08 (వుదయం ప్రతినిధి) :

హనుమకొండ జిల్లాలో త్వరలో చేపట్టనున్న జనగణన సంబంధించి గురు శుక్రవారాల్లో హౌస్ లిస్టింగ్ బ్లాక్ ల క్రియేషన్, మ్యాపింగ్ పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్పాయి అన్నారు. బుధవారం రోజున హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని ఎన్ఐసీ హాలులో జనగణనకు సంబంధించి జిల్లాలో హౌస్ లిస్టింగ్ బ్లాక్ ల తయారీ, మ్యాపింగ్ చేయడం గురించి తహసిల్దార్లకు కలెక్టర్ సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ జన గణనకు సంబంధించిన హౌస్ లిస్టింగ్ బ్లాక్ ల క్రియేషన్, మ్యాపింగ్ పై ఇప్పటికే అవగాహన కల్పించామని, మ్యాపింగ్ ప్రక్రియను రెండు రోజుల్లో పూర్తి చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఓ సత్యనారాయణరెడ్డి, ఎస్ ఓ రామ్ దయకర్ రెడ్డి, జనగణన అధికారి సతీష్, తహసిల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శి కి ఘన సన్మానం

చిట్యాల, ఏప్రిల్ 08 (వుదయం ప్రతినిధి) :

చిట్యాల గ్రామపంచాయతీలో గత ఐదు సంవత్సరాల నుండి పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించిన రవికుమార్ బదిలీ అయిన సందర్భంగా గ్రామ సర్పంచ్ తౌటం లక్ష్మి అంతయ్య పాలకవర్గం శాలువాతో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శి రవికుమార్ సేవలు అమోఘం అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఉప సర్పంచ్ బుర్ర వెంకటేష్ గౌడ్ వార్డు సభ్యులు జెట్టి మౌనిక కుమార్ జెట్టి కుమార్ పుల్ల నిర్మల తౌటం నవీన్ మహ్మద్ సలీమా చెర్ల చందు అల్లం అనూష కోడెల శ్రీలత మైధం శ్రావ్య వేల్పుల లక్ష్మి శనిగరపు మొగిలి మరియు పంచాయతీ సిబ్బంధి తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఆదుకున్న ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

నాగిరెడ్డిపేట్ఏప్రిల్ 08 (వుదయం ప్రతినిధి) :

మండలంలోని మాసంపల్లి గ్రామంలో సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన రూ.2 లక్షల 50 వేల చెక్కును గ్రామ సర్పంచ్ పెద్దపట్లల్ల సునంద కిషన్ రెడ్డి లబ్ధిదారురాలు వరిగే లక్ష్మికి ఇంటికే వెళ్లి అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ఆపదలో ఉన్న నిరుపేదలకు ప్రభుత్వం అండగా నిలుస్తూ సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోందని తెలిపారు.

లబ్ధిదారురాలు వరిగే లక్ష్మి మాట్లాడుతూ, సీఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి, ధన్యవాదాలు తెలిపారు.